ప్రజాశక్తి
శుక్రవారం 25 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నగర సుందరీకరణపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

ప్రజలకు మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు నగర సుందరీకరణకు కూడా ప్రాధాన్యత కల్పించాలని ఉద్యాన శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కె.వి. శ్రీనివాసులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ లు రహంతు జానీ, డి.ఈ రఘు రామ్, ఏ.ఈ లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

కరేడు' పై అభూత కల్పనలు..?

'కరేడు ఓ గొప్ప పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చెందబోతుంది....ప్రతి ఇంటికో ఉద్యోగం...ఉపాధి కల్పన జరగబోతుంది.. కావలి.. రామాయపట్నం..కరేడు అంతా కలిసి మహానగరంగా మారబోతోంది.. కూలీ పనులతో జీవనం సాగిస్తోన్న మీ జీవితాలు పూర్తిగా మారబోతున్నాయి." అభూత కల్పనలు ఇప్పుడు అధికారపార్టీ నేతల నుంచి వస్తున్నాయి....సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు, ఎంఎల్ఎలు సరిగ్గా ఇలాంటివి ఇవే మాటలు వచ్చాయి... " కృష్ణపట్నం పోర్టు ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారబోతుంది.. వందలాది పరిశ్రమలు వస్తాయి...లక్షలాది మందికి ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి.. నెల్లూరు జిల్లాతోపాటు కడప, ప్రకాశం, చిత్తూరు జిల్లా యువతకు ఉద్యోగాలు ఇస్తాం...నెల్లూరు జిల్లా విశాఖపట్నం తరువాత పారిశ్రామిక నగరంగా మారబోతుంది " అంటూ ఊదరగొట్టారు.. వాస్తవాలు మరిచి మళ్లీ కరేడు ప్రాంతాన్ని మరో కృష్ణపట్నం చేయడానికి అధికారపార్టీ నేతలు సిద్ధమవుతున్నారు..

- -20 ఏళ్లనాడు ఇదే కథలు -
- -అప్పటి అధికారపార్టీలు ప్రజలకు ద్రోహం
- -ఇప్పటి 'ఇంటూరి''ది అదే మార్గం
- -రామాయపట్నం పోర్టు కేంద్రంగా 20 వేల ఎకరాలు సేకరణ

ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ -కందుకూరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కరేడులో తమ భూములు ఇండోసోల్ పరిశ్రమకు ఇవ్వమని, ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని రైతులు, ప్రజలు తెగేసి చెబుతున్నారు. ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారి రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ప్రజలు , రైతులు పక్షాన నిలిచాయి.. తాము ప్రజలకు దూరమవుతామోనని భయంతో అధికార పార్టీ నేతలు రైతుల పక్షమని చెప్పారు. స్థానిక ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వరరావు రైతులను కందుకూరు పిలిపించుకొని, మత్స్యకార గ్రామాలకు వెళ్లి మీ భూములు ఎక్కడకీ పోవు. నేను మీకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. వైసిపి నేతలు ఈ ఉద్యమంలో బాగస్వాములయ్యారు. వామపక్షాలు, టిడిపి, వైసిపి, కాంగ్రెస్, ప్రజా సంఘాల మద్దతు తమకే ఉందని రైతులు మురిసిపోయారు.. ఇక కరేడు ప్రాంతాన్ని భూముల సేకరణ నిలిచిపోయినట్టే అని అందరూ భావించారు. బుధవారం నెల్లూరులో జరిగిన డిఆర్‌సి సమావేశం వేదికగా ఎంఎల్ఎ ఇంటూరు నాగేశ్వరరావు, టిడిపి నేతల మనోభావాలు బయటకొచ్చాయి. ఇండోసోల్‌కు భూములు ఇవ్వాల్సిందేనని, ప్రజలకు ఇళ్లు కట్టిస్తాం, మంచి పరిహారం అందిస్తామని తెగేసి చెప్పారు. పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అది జరిగితే ఈ ప్రాంతం నిజంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగాలు, ఉపాధి దొరికి పరిస్థితులే మారిపోతాయి.. ఎంఎల్ఎ మాటలకు స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా వద్దకు వచ్చి మీకే నా మద్దతు అని చెప్పి, కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తిట్టిపోస్తున్నారు.. ఇదే సభలో వైసిపి ఎంఎల్‌సి మాధవరావు, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మధ్య మాటలయుద్ధం సాగింది. వైసిపి ప్రజల పక్షాన నిలవగా, టిడిపి ఎంఎల్ఎలు కంపెనీ పక్షాన నిలిచారు. తాజాగా ప్రభుత్వం రామాయపట్నం పోర్టు కేంద్రంగా 20 వేల ఎకరాలు భూసేకరణ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రావూరు, చేవూరులో 5 వేల ఎకరాలు, ఇప్పుడు కరేడు వద్ద 8300 ఎకరాలు తీసుకుంటే, మిగిలిన 7 వేల ఎకరాలు ఎక్కడ తీసుకుంటారోనని భయం ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చే వరకు తెలీదు. పారిశ్రామికవేత్తలు కేవలం ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామనే ఒకే ఒక్క మాటతోనే ప్రభుత్వం భూములు ఇస్తుంది. పరిశ్రమలు పెట్టకుండా భూములు కొల్లగొడుతోంది. పరిశ్రమల పెట్టకపోతే తిరిగి ప్రభుత్వం భూమి వెనక్కి తీసుకునే పరిస్థితులు మాత్రం కనిపించడం లేదు.

అప్పటి ఎంఎల్ఎలవి ఇవే మాటలు..!

ఇప్పటి కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పినట్లు 2004లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఎంపి, ఎంఎల్ఎలు ఇంత కన్నా ఎక్కువ మాటలు చెప్పారు. ప్రజలు, రైతులు తమ భూములు ఇవ్వమని ఆందోళన చేశారు. ఇప్పటి టిడిపి నేతలు రైతులకు మద్దతుగా నిలిచారు. పారిశ్రామిక అభివృద్ధికి ఎవరూ వ్యతిరేకులు కాదు. ఆ పేరుతో జరుగుతోన్న భూ దోపిడికి మాత్రమే ప్ర స్తుతం మాట్లాడు తు న్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 2004లో ఎంపి, పది మంది తొమ్మిది మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్ పార్టీ కైవశం చేసుకుంది. ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు) ఆదాల ప్రభాకర్‌రెడ్డి (సర్వేపల్లి) కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి (అల్లూరు) పి. ప్రకాశరావు (గూడూరు) నెలవల సుబ్రమణ్యం (సూళ్లూరుపేట) నేదరుమల్లి రాజ్యలక్ష్మీ (వెంకటగిరి) మేక పాటి చంద్రశే ఖర్‌రెడ్డి (ఉద యగిరి) వారంతా భూసేకరణకు మద్దతు ప్రకటించారు. టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతులకు మద్దతుగా పోరాటం చేశారు. ఇప్పుడు రైతులు లేవనెత్తిన అను మానాలు అప్పుడు వచ్చారు. పోరాటం ఫలితంగా ఎకరా రూ. 6.70 లక్షల ధర మాత్రమే పెంచు కోగలిగారు. కాంగ్రెస్ నేతలు టిడిపి, కమ్యూనిస్టుల మాటలు నమ్మొద్దని, పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయి,. ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతాయి చిలక పలుకులు పలికారు. సుమారు సెజ్‌ల పేరుతో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఇప్పుడు అంతా శూన్యంగా కనిపిస్తు న్నాయి. రైతుల భూములు పోయాయి తప్ప, ఏమీ మిగలేదు. అప్పుడు మాటలు చెప్పిన నేతలు ఇప్పుడు ఏమీ మాట్లాడే పరిస్థితుల్లో లేరు. ఇంటూరు నాగేశ్వరరావు ఈ విషయాలు తెలుసుకోకుండా కరేడు ప్రాంత ప్రజలు, రైతులకు ఆభూత కల్పనలు సృష్టిస్తున్నారు. వాస్తవ పరిస్థితులు గుర్తించి ప్రజలు, రైతులకు న్యాయం చేయాల్సిన నేతలు, ప్రజా ప్రతినిదులు తమ రాజకీయ ప్రయో జనాల కోసం రైతుల జీవితాలను తాకట్టు పెడుతున్నారు..

కరేడులోని పచ్చని పంట పొలాలు

"ఇండోసోల్" ప్రతినిధుల బేరాలు!

కరేడులో రైతులు, ప్రజలు ఉద్యమం ఓ వైపు ఉవ్వెత్తున సాగుతుంది. మరో వైపు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పోరాటానికి మద్దతుగా నిలుస్తు న్నారు. అధికారపార్టీ నేతలు కరేడు భూములు తీసుకోడానికి సిద్ధం కావడంతో ఇప్పుడు ఇండోసోల్ కంపెనీ ప్రతినిధులు నెల్లూరులో వాలిపోయారు. మీడియా ప్రతినిధులను ప్రలోభపెట్టి తమకు వ్యతిరేకంగా వార్తలు రాయకుండా, అనుకూలంగా వార్తలు రాయించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కలవాలంటూ కొందరి మీడియా ప్రతినిధులకు అరకొరగా సున్నితంగా తిరస్కరించారు. ప్రజా ఉద్యమం సాగుతున్న సమయంలో ఇలాంటివి తప్పని కొందరు తెలిపినట్లు తెలిసింది. ఉద్యమాన్ని నీరుగార్చి,తమకు అనుకూలంగా తిప్పుకోడానికి కొందరు రాజకీయ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి.

మట్టెంపాడు ఇనాం భూములు

నిరుపేదలకు పంపిణీ చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గం, ఆమంచర్ల పంచాయతీలోని మట్టెంపాడులో సర్వే నెంబరు-3లో ఉన్న ఇనాం భూములు కబ్జాకోరుల భారిన పడకుండా గడిచిన 30 ఏళ్ల నుంచి సాగుబడి చేసుకుంటున్న నిరుపేద రైతులకు పట్టాలు అందజేసి వారి జీవనోపాధికి రక్షణ కల్పించాలని జిల్లా సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో మట్టెంపాడు గ్రామ ఇనాం భూములకు సంబంధించిన సమస్యపై సిపిఎం జిల్లా కమిటీ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి,సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల సిపిఎం కార్యదర్శి పి.జనార్ధన్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మట్టెంపాడు గ్రామ సర్వే నెంబరు -3కి సంబంధించిన 500 ఎకరాల ఇనాం భూమిలో 384 ఎకరాల భూమిని 1960లో ముత్తుకూరు మండలం రాళ్లపూడి గ్రామస్థులైన మెట్ట రాజగోపాల్‌రెడ్డి ఇనాం దారుడి వద్ద నుంచి కొనుగోలు చేశారన్నారు. మెట్ట రాజగోపాల్‌రెడ్డి పేరుతో తాళ్లపూడి ప్రాంతంలో భూమి ఉండటం వల్ల ప్రభుత్వం సీలింగ్ విధానం అమలు చేయడంతో గవర్నమెంట్ నుంచి నగదు తీసుకోని భూమిని వదిలివేశారన్నారు. ఆ ఆ సంగతి తెలిసిన ఓ విశ్రాంతి తహశీల్దార్ నగదు తీసుకోని అక్రమ పద్ధతిలో కొందరి వ్యక్తుల పేరుతో నకిలీ పట్టాలు పంపిణీ చేశారన్నారు. అప్పటిలో కలెక్టర్‌గా వ్యవహరించిన కె.సుజాతరావు ఈ భూమి వ్యవహారంపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అప్పటి రూరల్ తహశీల్దార్ ధర్మయ్యను ఆదేశించారని తెలిపారు. విచారణ చేసిన ధర్మయ్య ఈ భూములు ఇనాం దారులకే చెందాలని, నివేదిక అందజేశారన్నారు. అప్పట్లో సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ జక్కావెంకయ్య మరికొంత మంది సీనియర్ నాయకుల నాయకత్వంలో 110 ఎకరాల భూమిని నిరుపేద రైతులకు పంపిణీ చేశారన్నారు. ఆ భూమిని అప్పటి నుంచి సాగిస్తుండేవారన్నారు. మెట్ట రాజగోపాల్‌రెడ్డి కుమారుడు మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం దగ్గర తీసుకున్న నష్టపరిహారానికి 5 శాతం వడ్డీతో తిరిగి ప్రభుత్వానికి చెల్లించి 20 మంది కుటుంబ సభ్యులతో ఈ భూమికి సంబంధించిన పాస్ పుస్తకాలు పుట్టించారన్నారు. ఈ భూ సమస్య మళ్లీ వెలుగులోకి రావడంతో అప్పటి కలెక్టర్ శ్రీకాంత్ భూమికి సంబంధించిన పట్టాలు, పాస్ పుస్తకాలు అన్ని నకిలీవంటూ పేర్కొంటూ అబేయన్స్‌లో పెట్టి భూములను సిసిఎల్‌ఎ కోర్టుకు సరెండర్ చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాచమల్లు అనే వ్యక్తి 20 ఎకరాలల్లో మామిడి మొక్కలు నాటి అమ్మారన్నారు. 20 అడుగుల బాటను ఆక్రమించి మరో 30 ఎకరాల భూమిలో టెంకాయచెట్లు నాటి, చుట్టూ పెన్సింగ్ వేసి భూ కబ్జాకు పాల్పడుతున్నారన్నారు. ఈ వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు

మైనార్టీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు 15శాతం తగ్గకుండా ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలను అందించాలనికలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి శాఖల వారీగా ముస్లింమైనార్టీలకు అందించిన సంక్షేమ, అభివద్ధి పథకాలపై చర్చించారు. ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ అధికారి హైపా, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డిఇవో బాలాజీరావు, డ్వామా పీడీ గంగాభవాని, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్‌వలి, పాల్గొన్నారు.

నేడు మంత్రి 'కొలుసు' రాక

కందుకూరు : రాష్ట్ర గహ నిర్మాణ, ఐ అండ్ పి ఆర్ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా పర్యటన ఖరారైంది. అందులో భాగంగా మధ్యాహ్నం 4.30 గంటలకు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొననున్నారు.

త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడికుడి-శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి - దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు ,వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను ఈ విధంగా వినుమురులో మంచినీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ కే .కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, డిఎఫ్ఓ-ఖాదర్ భాషా, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష వంశీకష్ణ ఇతరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి

నెల్లూరు పరిశ్రమలు ఏర్పాటుతో జిల్లా అభివద్ధికి తోడ్పాటు అవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్. ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మన చుట్టు పరిసరాల పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని, అందుకోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని టీడీపీ కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గు రువారం లబ్ధిదారులకు డస్ట్ బిన్ ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా జితేంద్ర గౌడ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ట్లాడుతూ ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్య ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నెం మధు ఆ ధ్వర్యంలో డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలం సాలిపేట గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్న వారిపై గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు దాడి దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 9720 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వారందరూ కర్లపాలెం రావూరి కి చెందినవారు. కేసు నమోదు చేశారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

తోటపల్లిగూడూరు :మండలంలోని ఇసుకపాలెం రైతు సేవ కేంద్రం పరిధిలో గురువారం జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యాన ప్రధానమంత్రి రాష్ట్ర కషి వికాస్ యోజన (పి. ఎం. ఆర్. కె. వి. వై) పై శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్ర మంలో జిల్లా వనరుల కేంద్రము నెల్లూరు, సహాయ వ్యవసాయ సంచాలకులు సి. మారుతీ దేవి పాల్గొన్నారు. రైతులకు సమతుల ఎరువుల వాడకము, సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు.గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం : వైసిపి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులను వరుస అరెస్టులతో ఇబ్బందులుపెట్టడంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. తప్పుడు కేసులతో కాకాని గోవర్ధన్ రెడ్డి ఇబంది పెడుతున్నారన్నారు. . మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనయుడు రంజిత్ రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షులు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి, బాలకష్ణారెడ్డి, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు సిద్ధిక్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు అశ్రీత్ రెడ్డి ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదలకు ఆరోగ్య విషయంలో అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని 25 మంది బాధితులకు రూ. 11,65,744 విలువ గల చెక్కులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుసారెడ్డి కష్ణారెడ్డి, ముచ్చు శ్రీనివాసరావు ఉన్నారు.

సత్తాచాటిన క్రీడాకారులు

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు క్లబ్‌లో నిర్వహిస్తున్న 47వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు బ్రిడ్జ్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు తమ సత్తాను చాటారు. ఈ క్రీడా పోటీలల్లో పాల్గొని విజయం సాధించిన ఎపి పిఎస్‌పిడిసిఎల్ క్రీడాకారులందరినీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు , డైరెక్టర్లు కె.గురవయ్య, అయూబ్ ఖాన్ లు ఫోన్‌లో అభినందనలు తెలిపారు. ఎస్ఈ కూడా వి. విజయన్ మాట్లాడారు.

పారిశుధ్య కార్మికుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు :కూటమి ప్రభుత్వం తక్షణమే పారిశుధ్య పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థలో పారిశుధ్య పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు 9వ డివిజన్లో పిలిచిన టెండర్లను చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం గాంధీ బొమ్మ వద్ద నుంచి వి.ఆర్.సి సెంటర్ వరకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటున్న మున్సిపల్ కార్మికులను, ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న మంత్రి నారాయణ నియోజకవర్గం లో టెండర్స్ ని ఆహ్వానించారని గుర్తు చేశారు. గతంలో 2014 నుంచి 2019వరకు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఇదే విధానాన్ని అమలులోకి తీసుకొస్తే నాలుగున్నర సంవత్సరం పాటు ఏకదాటిగా, సమరశీలంగా కార్మికులందరూ 279 జివోను రద్దు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా చేశారని గుర్తు చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు పని భద్రత లేకుండా, జీతాలు సక్రమంగా ఇవ్వకుండా ఉండే ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామన్నారు. పారిశుధ్య పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే విధానాన్ని వెనక్కు తీసుకోనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూ షణం, రాష్ట్ర కోశాధికారి జ్యోతి బసులు పాల్గొని ప్రసంగించారు. సిపిఎం పార్టీ నగర రూరల్ కార్యదర్శిలు కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, నాయకులు సూర్యన ారాయణ, సుధాకర్, శివాజీ, కోటేశ్వరరావు, మాల కొండయ్య, కామాక్షమ్మ, దేశమూర్తి, సుజాతమ్మ, సునీల్, లోకేష్, వజ్రమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ, భారతి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

'కందుకూరు'లో శరవేగంగా అభివృద్ధి

ఓర్వలేకనే ప్రతిపక్షాలు అస్యతప్రచారం - మీడియా సమావేశంలో ఎంఎల్ఎ 'ఇంటూరి' ఫైర్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో గడిచిన 40 ఏళ్లతో పోలిస్తే, ఈ ఏడాదిలో అభివద్ధి వేగంగా జరిగిందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు చల్లని చూపుతో బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. . ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ప్రజలంతా హ్యాపీగా ఉన్నారన్నారు. అది సహించలేని వైసిపి నేతలు లేనిపోని అసత్య ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. అభివద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ తమపై బురద జల్లుతున్నారన్నారు. వారంతా తీరుమార్చుకోవాలని, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కందుకూరు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివద్ధి చెందేందుకు కషి జరుగుతోందన్నారు.. కరేడు భూ సేకరణ విషయంలో రైతుల ఆవేదనను అధికారులతో కలిసి తాను సిఎం చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకువెళ్లానని నాగేశ్వరరావు చెప్పారు. కేవలం 4,500 ఎకరాలు మాత్రమే సేకరించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని స్పష్టం చేశారు. కానీ వైసీపీ నేతలు ఆ గ్రామాలలోకి వెళ్లి అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సోషల్ మీడియాలో పదేపదే అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. లింగసముద్రం మండలంలో జెఎస్ డబ్ల్యు కంపెనీకి వేలాది ఎకరాలు ధారాదత్తం చేస్తున్నారని ప్రతిపక్షాలు మరో నాటకానికి తెర తీశాయన్నారు. 2022లో అప్పటి వైసిపి ప్రభుత్వం హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ నివేదిక ఆధారంగా 2023లో శాంపిల్ తవ్వకాల కోసం జీవో విడుదల చేసిందని తెలిపారు. జెఎస్ డబ్ల్యు కంపెనీ నుంచి 1.5 కోట్లు డబ్బులు కట్టించుకుని, 11,947 చదరపు మీటర్ల పరిధిలో తవ్వకాలకు అనుమతులు ఇచ్చిందన్నారు. అవన్నీ బయట పెట్టకుండా, తమ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావును ఉద్దేశించి నాగేశ్వరరావు ఘాటుగా మాట్లాడారు.ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంపై అధికార పార్టీ వ్యక్తులు దాడి చేశారంటూ కొందరు కట్టుకథలు ప్రచారం చేశారని ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు.. దాడులు చేసే సంస్కతి తమది కాదన్నారు. త్వరలో జరిగే కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు, 2029 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలు తమ వైపే ఉంటారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించగల ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని 6వ వార్డు మక్కా మసీదు వద్ద జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అందకపోతే వాటిగల కారణాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని మక్కా మసీదు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో 13 లక్షల రూపాయల సి.సి డ్రైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ కె అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ వార్డు నాయకులు షేక్ ఫిరోజ్, సయ్యద్ అష్ఫాక్ బాషా, నసీర్, సలాం, దావూద్ అస్లమ్, షేక్ మియాం, రాజు, దావూద్ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు ఉన్నారు.

బాలికా సదన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని మార్కండేయ స్వామి గుడి వద్ద ఉన్న బాలికా సదన్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారుబాలికా సదన్ లో ఉన్న చిన్న చిన్న బాలికలు తమ బట్టలను స్వయంగా ఉతుక్కోవడం, పరిసరాలు మురికి చెత్తతో నిండి ఉండడాన్ని చూసి ఇన్‌ఛార్జి వార్డెన్ పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా బాలికలతో మాట్లాడిన ఎమ్మెల్యే మీకు ఏ సమస్య ఉన్నా నాకు తెలపాలని చెప్పారు.. పిల్లలకి అందుతున్న వసతులు, భోజన ప్రమాణాలు, పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇంకోసారి ఇక్కడ ఇలాంటి వాతావరణం పునరావతం కాకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డెన్ తో పాటు సంబంధిత సిబ్బందిపై సీరియస్ గా స్పందించిన ఆయన, విధులను సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఎంపిపిఎస్ వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు భోజనం ప్లేట్లు,నోటు పుస్తకములు, పెన్సిల్లు, వాటర్ బాటిల్స్ గురువారం అందజేశారు. సందర్భంగా ఎంఇఓ సుబ్బారెడ్డి మాట్లాడారు. మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు రవ్వా శ్రీని వాసులు, చిన్ని వెంకట సాయి పూర్ణ తేజ, కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కె.పద్మజ, ఎమ్.శేషమ్మ,సిఆర్‌పి ప్రతిభ ఉన్నారు.

పాలిటెక్నిక్ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-2026 మొదటి సంవత్సరంలో మిగిలిన ఎలక్ట్రికల్(డిఇఇఇ) , సివిల్(డిసిఇ) డిప్లామా సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తునట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9505504201, 9985152442,9866174419 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఓలా, ఉబర్, రాపిడ్ వం టి ప్రైవేటు సంస్థలు ఆటో డ్రైవర్ల శ్రమను దోపిడీ చేస్తు న్నాయని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. సురేష్, మారుబోయిన రాజాలు పేర్కొన్నారు. కేర ళ రాష్ట్రం త్రివేంద్రంలో ఈ నెల 29, 30, 31 తేదీలలో జరిగే ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేష న్ ఆల్ జాతీయ మహాసభలను పురస్కరించుకొని గు రువారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెం టర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని నెరవేరుస్తామని సిఎం చం ద్రబాబునాయుడు చేసిన ప్రకటన ఆనందదాయకమన్నారు. అయితే ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు డ్రైవర్లకు నష్టదాయకమైన ప్రయివేట్ యాప్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ త రహాలో ప్రభుత్వమే యాప్ నిర్మించి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలన్నారు. ఆటో కార్మిక సంఘం జిల్లా క మిటీ సభ్యులు ఎం. సుధాకర్, రవీంద్ర, స్వర్ణ బాబుం వు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా తాగునీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షించాలని, కుళాయి పన్నులను విధిగా వసూలు చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఈ. రామ్ మోహన్ రావు, పబ్లిక్ హెల్త్ విభాగం ఎస్.ఈ మోహన్ రావు ఉన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి: పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జూలై 15 నుంచి 31 వరకు డివిజన్, మండల కేంద్రాలలో ఆందోళనలకు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం కావలిలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. పాఠశాలలకు టీచర్లను కేటాయించాలని, పాతూరు మున్సిపల్ హైస్కూల్ కి ఆట స్థలం కేటాయించాలని, వడ్డెపాలెం - 8 వార్డ్ ప్రాథమిక పాఠశాలలను విలీనం ఆపాలని, కావలి జెడ్‌పి పి బాలికల, బాలుర స్కూల్స్ విలీనం ఆపాలన్నారు. కావలిలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్ కి పెరిగిన ధరల కనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ తో మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు జి. జగన్, కమిటీ సభ్యులు సాయి, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-కలిగిరి: ఆయిల్ పామ్ సాగు వారికి ఆశాకిరణంగా మారుతోంది. మన దేశం ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించినప్పటికీ, వంట నూనెల విషయంలో మాత్రం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలో మార్పుల వల్ల వంట నూనెల ధరలు తరచూ హెచ్చుతగ్గులకు లోనవుతుండటంతో, భారత ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అనే పథకాన్ని ప్రారంభించి వంట నూనె పంటల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో ఆయిల్ పామ్ పంటకు ముఖ్య స్థానం కల్పించింది. మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో నర్సరీలో మొక్కల పెంపకం నుంచి రైతులు మొక్కలు నాటి దిగుబడి తీసుకునే వరకు అనుసరించాల్సిన అన్ని దశలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, ఆయిల్ పామ్ సాగుతో పాటు ఇతర ఉద్యాన పంటల సాగు గురించి కూడా వివరించారు.

ఆర్‌టిసి స్థలాలను కాపాడుకుందాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: విజయవాడ గవర్నర్ పేట -2 డిపో విజయవాడ పాత బస్టాండ్ స్థలాలను బహుళ జాతి సంస్థల షాపింగ్ మాల్ కు ఇచ్చే ప్రతిపాదన నిర్మించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఆర్టీసీ డిపో వద్ద ఆత్మకూరు డిపో ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ గౌరవాధ్యక్షుడు మహమ్మద్ అలీ మాట్లాడుతూ విజయవాడ గవర్నర్ పేట పాత బస్టాండ్ స్థలాలను లూలూ షాపింగ్ మాల్ ఇచ్చే ప్రతిపాదన విరమించు కోవాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఆర్టీసీకి ఇవ్వాలని ప్రధాన డిమాండ్ పై నిరసన కార్యక్రమం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ బాధ్యులు నరసింహులు, కార్యదర్శి ఏ. వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ సుందరయ్య, ఎస్ పెంచలయ్య, జాయింట్ సెక్రెటరీ దిలీప్ కుమార్, ఎం సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, ఎస్ శీనయ్య, ఎస్కే జమీర్, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో

ప్రజాశక్తి-కావలి

ఎపి ఎస్‌డబ్ల్యుఎఫ్ కావలి డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆర్.టి.సి. విలువైన ఆస్తులను ప్రయివేటు సంస్థలకు అమ్మేందుకు కోరుతూ ఎన్.డబ్ల్యు.ఎఫ్. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు గురువారం కావలి డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెడరేషన్.నాయకులు మాట్లాడుతూ, విజయవాడ గవర్నర్ పేట 2 డిపో ఆస్తులను ప్రభుత్వం అమ్మాలని ప్రయత్నిస్తున్నదని, దానిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో నాయకులు షేక్. కాలేషా, టి. రోశయ్య, యు.మధు, షేక్. గౌస్ అల్లా బాషా, పి. సి. మాతయ్య, ఎం. వెంకయ్య, షేక్. శిలార్, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచ లయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

కావలిలో

చెరకు ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

-ఏపి చెరకు రైతుల సంఘం డిమాండ్

మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: కోవూరు చెరకు ఫ్యాక్టరీని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కార్మికుల బకాయిలు చెల్లించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఏపి చెరకు రైతుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక సీతాపోలయ్య భవనంలో ఏపి చెరకు రైతుల సంఘం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, అధ్యక్షులు బి.రఘురామయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, వ్యకాస.జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె బాబు, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెరకు పరిశ్రమను తిరిగి తెరిపించాలని అఖిల పక్ష రైతు సంఘాలు డిమాండ్ చేస్తే సహకార రంగంలో కొనసాగిస్తామని, పరిశ్రమను తిరిగి తెరిపిస్తామని పాలక పార్టీలు హామీలు ఇచ్చాయని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్యాక్టరీకి ఫీజిబిలిటీ లేదని కుంటి సాకు చెప్పి, ఫ్యాక్టరీ ఉన్న ప్రాంతాన్ని, 124 ఎకరాల భూమిని కారుచౌకగా కాజేయాలని ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఏళ్ల తరబడి కార్మికుల బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వల్ల కార్మికుల కుటుంబాలు వీధుపాలయ్యాయన్నారు. ఎన్నో పోరాటాల కారణంగా కార్మికుల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 15 విడుదల చేసి రూ. 105.94 కోట్లు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు 2022లో జారీ చేసిందన్నారు. సుగర్ ఫ్యాక్టరీల డైరెక్టర్ బకాయిలు చెల్లించేందుకు రూ.22 కోట్ల 37 లక్షలు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల చెరకు ఫ్యాక్టరీ మూతపడిందన్నారు. వాస్తవానికి ఈ ఫ్యాక్టరీకి రూ.400 కోట్లు నిధులు కేటాయించి సహకార రంగం ఆధ్వర్యంలో పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కోవూరు, నెల్లూరు, కావలి ఈ మూడు నియోజకవర్గాల్లోని 15 మండల రైతాంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం జిల్లాలో పలు ప్రయివేట్ పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్లు రాయితీ ఇస్తామని ప్రకటించిందని, అంతే కాకుండా పరిశ్రమలు స్థాపించిన, స్థాపించకపోయినా బడా కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా భూములు కట్టబెడుతున్నారన్నారు. ఇంత చేస్తున్న ప్రభుత్వానికి కోవూరు చెరకు ఫ్యాక్టరీని ప్రారంభించ చేయుటకు, రూ.400 కోట్లు కేటాయించడం పెద్ద భారం కాదన్నారు. వాస్తవానికి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి అనేది ఉంటే తక్షణమే కోవూరు చెరకు ఫ్యాక్టరీని పునరుద్దరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆశావర్కర్ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఏడుగురితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కార్యదర్శి వై.అనురాధ, అధ్యక్షురాలు సూరి ఆరోగ్యమ్మ, సభ్యులు కామేశ్వరమ్మ, పెంచలమ్మ, సునీత, ఎస్ శారదా, అరుణమ్మ, డి శ్రీదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశా జిల్లా యూనియన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపనని రమేష్, మండలంలో ఉండే ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

సాలె శ్రీనివాసులు, తండ్రి వెంకయ్య, ఇస్కాన్ సిటీ, సెవెన్ ఓక్ అపార్ట్‌మెంట్, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.105, నెల్లూరు సిటీ నేను **తే25-06-2025**న నా **పాస్ పోర్ట్ నెం.T297884** పాతమార్కెట్ రోడ్డు నుండి ఇస్కాన్‌సిటీలోని మా ఇంటికి ఆటో లో వెళ్తుండగా మార్గమధ్యలో జారిపడిపోయినది. ఈ పాస్‌పోర్ట్ ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగు పారితోషికం పొందగలరు.

సాలె శ్రీనివాసులు, తండ్రి వెంకయ్య,
ఇస్కాన్ సిటీ, 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.105,
నెల్లూరు సిటీ. సెల్: 9177285132

సవరణ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు ఎడిషన్ **తే.19-06-2025** నాటి ప్రజాశక్తి దినపత్రికలో నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు **S.O.P. No.55/2025** నంబరు పిటిషన్ కు సంబంధించిన నోటీసు ప్రకటనలో Sl.No.8 వ షెడ్యూల్ లో సర్టిఫికెట్ నెం. **4682** గా పొరపాటుగా పబ్లిష్ అయినది, దీనిని సర్టిఫికెట్ నెం.**4282** గా సరి చూసుకోవలసినది. అదేవిధముగా **Distinctive No.205294** గా పొరపాటుగా పబ్లిష్ అయినది. దీనిని **Distinctive No.2052924** గా సరి చూసుకోవలసినది. పై పిటిషన్ **S.O.P.No. 55/2025** వాయిదా **తే30-07-2025** ది నాటికి వేసి వున్నారు.

షేక్.ఆరిఫ్ మాలిక్
కామిల మాలిక్ పఠాన్
పిటిషనర్లతరపు న్యాయవాదులు, నెల్లూరు.

సిపిఐ కార్యదర్శిగా కొప్పర్తి నాగరాజు

ప్రజాశక్తి-కావలి: సిపిఐ కావలి నియోజకవర్గ 25వ మహాసభ గురువారం కావలి షాజిమంజిల్‌లో జరిగింది. నూతన కార్యదర్శిగా కొప్పర్తి నాగరాజు ను ఎన్నుకున్నారు. సభకు పి.నారాయణ, వై.రవి, తన్నీరు పద్మలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్య అతిధులు గా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సహాయ కార్యదర్శిగా పి. మాలకొండయ్యలు పాల్గొన్నారు. వారుమాట్లాడారు. అనంతరం29 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికోవడం జరిగింది. నూతన కావలి నియోజక వర్గ కార్యదర్శిగా కొప్పర్తి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా దమ్ము దర్గాబాబు, పి బోసులు ఎంపికయ్యారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మహిళలు మెప్మా సహకారంతో బ్యాంకు రుణాలను పొంది పలు రకాల వ్యాపారులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం బెజవాడ గోపాల రెడ్డి పార్క్ సెంటర్‌లో మెప్మా అర్బన్ మార్కెట్ ను గురువారం ఆమె ప్రారంభించారు.పట్టణంలోని మహిళలు మెప్మా ద్వారా స్వయం సంఘాల మహిళలు ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు రకాల ఉత్పత్తులు తయారుచేసి మెప్మా మార్కెట్ ను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, టిడిపి నాయకులు ఎం.వి శేషయ్య, శ్రీకాంత్ రెడ్డి, దశరథ్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలం లోని అన్ని రేషన్ డీలర్లు పంపిణీలో సకాలంలో లబ్ధిదారులకు అందించాలని డిప్యూటీ తహశీల్దార్ నిమ్మల చెంచయ్య అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 26 నుంచి 30 తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద నే సరుకులు పంపిణి చేయాలన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి: శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో కీర్తిశేషులు చిడిపోతు కృష్ణకుమారి, భర్త పాపయ్య, దాతృత్వంతో నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పి. మాధవి ద్వారా అందజేశారు. నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పించుటకు, కుట్టుమిషన్లు ఏర్పాటు చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.

వెన్నుపోటు మోసం బాబుకు సొంతం

ప్రజాశక్తి - ఉదయగిరి: సొంత మామను వెన్నుపోటు పొడవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నారా చంద్రబాబు నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్ ఆర్ నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ మూలె పద్మజ, వినయ్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి,కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక జిల్లా ప్రపరిషత్ హైస్కూల్ లో శంకర్ నేత్రాలయ చెన్నయ్ కొర్రపాటి కుమార రాజా చౌదరి, సుశీలమ్మ గార్ల సౌజన్యంతో ఇ మెడ్ ఈవెంట్ సంస్థ దాతలు గడ్డిపాటి సుధీర్, శ్రీమతి ప్రియాచౌదరి, లాస్య లక్ష్మి ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో కుమార్ రాజా చౌదరి ఉపాధ్యాయుడుగా, సుశీలమ్మ వైద్య సేవలో ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు ఉచితంగా సేవలు అందించాలనే సంకల్పంతో శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆహ్వానించగా మానియోజకవర్గం తప్పక వస్తాను అనడంతో సంతోషం వ్యక్తం చేశామన్నారు. జూలై 16న ప్రారంభమైన వైద్యశిబిరం 24వ తేదీతో ముగిసింది. ఉచిత వైద్య శిబిరంలో 16వందల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా160మందికినేత్రాలయ వైద్యులు డాక్టర్ గజేంద్ర కుమార్ వర్మ విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేసి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. మరో 140మంది కి చేయాల్సి ఉండగా వారికి పలు రకాల ఆరోగ్య సమస్యలు ఉండడంతో వారికి చెన్నైలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు.

మృతుల కుటుంబాలకు దాతృత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో నిత్యన్నదాత, కంచి పరమేశ్వర రెడ్డి ఇటీవల మృతి చెందిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున రూ.30 వేలు సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కంచి పరమేశ్వరుడు అందజేశారు. కంచి పరమేశ్వరి స్వయంగా మృతుల కుటుంబాలను పరామర్శించి నగదు అందజేసినట్టు తెలిపారు.లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనాడు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో మాలాంటి పేదవారి ఆకలిని తీరుస్తూ బస్టాండ్ నెల్లూరు పాలెం హాస్పిటల్ ఎదురుగా మంచినీరు, మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీరుస్తూ మాకు రూ .10వేలు దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కరేడు పోరాటానికి సంఘీభావం

ప్రజాశక్తి-ఉలవపాడు: ఉలవపాడులో సిపిఎం కార్మిక శాఖా సమావేశం ఎస్. డి. జహీర్ అధ్యక్షతన జరిగింది. ఈ శాఖ సమావేశంలో సిపిఎం గుడ్లూరు, ఉలవపాడు ప్రాంతీయ కమిటీల కార్యదర్శులు జీ.వీ, జి వి బి కుమార్ లు పాల్గొని మాట్లాడారు. కరేడులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ఆటో, అంగన్వాడి, ఇతర కార్మికుల తరపున పాల్గొనాలని, వారి పోరాడటానికి అండగా ఉంటామని, ఇంటింటికి కరపత్రాలు పంచి రైతులు,కూలీలు, కార్మికులను చైతన్యం చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణ నుండి ప్రభుత్వం వెనక్కి పోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో శాఖా కార్యదర్శి ఎస్. డి గౌస్ బాషా, శాఖ సభ్యులు సిహెచ్ ఇందిరావతి, కే తిరుపతమ్మ, వై కోటేశ్వరమ్మ, ఏ గీత, జే ప్రవీణ, ఎస్.కె మీరాసా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సమాజంలో జరుగుతున్న అనైతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని బాలికలను ఎవరైనా ఇబ్బంది కలిగించే విధంగా తెలిస్తే వెంటనే తెలపాలని తెలిపారు.కార్యక్రమంలో సీఐ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని అలాంటప్పుడే ఉత్తమమైన ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునన్నారు.

రూ.100 కోట్లు నొక్కేసిన ఎంఎల్ఏ

ప్రజాశక్తి-కావలి.: గత జనవరిలో ముసునూరులో బయట పడిన "అనంతార్థ అసోసియేట్స్ "ఆధ్వర్యంలో సుభాని అనే వ్యక్తి చేసిన రూ.800 కోట్లు కుంభకోణంలో కావలి ఎంఎల్ఏ దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, కావలి డి.ఎస్.పి.శ్రీధర్, కావలిరూరల్.సి.ఐ. రాజేశ్వరరావులతో కలిసి రూ.100 కోట్లు లంచం తీసుకుని, కేసుని నీరుగార్చారని మాజీ కావలి ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గురువారం తన నివాసంలో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ, 2 రోజుల క్రితం తాను దగదర్తిలో ఓ కార్యక్రమంలో కావలి ఎం.ఎల్.ఏ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పై అవినీతి ఆరోపణలు చేశానన్నారు. తనపై కక్ష్యతో అయన వెనుక ఉన్న నలుగురు (భట్రాజు) మీడియా బ్యాచ్ చేత " లిక్కర్ కుంభకోణంలో రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేరుకూడా ఉందన్నారు. ఆయనకు ఎన్నికలప్పుడు రూ.8 కోట్లు జగన్ నుండి వచ్చాయన్నారు. అయన పి. ఏ. ద్వారా లిక్కర్ కుంభకోణం డబ్బు చేరింది. ఇది తెలిసి, రామిరెడ్డి పరార్ అయ్యాడు. "అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టించాడని ఆరోపించారు. పైగా ఇతర చానళ్ళలో కూడా తనపై ప్రచారాలు చేశారని, తక్షణమే నేను కావలికి వచ్చి, ఇలా ప్రెస్ మీట్ పెట్టానని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎరామిరెడ్డి

'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి-బిట్రగుంట: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బోగోలు మండల టిడిపి కార్యదర్శి లేళ్ల పల్లి సుధీర్ బాబు, వార్డు సభ్యులు చిలక జై రామ్, రఫీ ,టిడిపి నాయకులు గురువారం బోగోలు మండలం విశ్వనాథరావుపేట లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని, కరపత్రాలు అందజేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారన్నారు. సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు పేట శ్రీధర్, నేతాజీ, శివ కోటయ్య, తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

ఖాన్ సాహెబ్ ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక పంచాయతీ బస్టాండులో వెలిసివున్న హజరత్ సయ్యదినా అబ్దుల్ ఖాదిర్ ఖాన్ సాహెబ్ ఔలియా ఉరుసు ఉత్సవాలు గతరెండు రోజులు ఘనంగా జరిగాయి. గురువారం సాయంత్రం ఆస్తాన ఖాదరియా నుండి బయలుదేరిన గంధం మేళతాళాలతో, ఫకీరు జరబులతో, గీతాలాపనలతో పురవీధుల మీదుగా దర్గా షరీఫ్ చేరింది. దర్గాలో సందల్ మాలీ, చదివింపులు అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు. రాత్రి ఖాదరియా ఆస్తానాలో సహపంక్తి భోజనాలు జరిగాయి.కార్యక్రమంలో ఆస్తాన ప్రముఖులు మితాయిగిరి అహమద్, ఫరుద్దీన్, నజీర్, ఉస్మాన్ అలీ, టీడీపీ జిల్లా మైనారిటీ నాయకుడు రియాజ్ , స్థానిక ఎంపీటీసీ ఎస్దాని మస్తాని పాల్గొన్నారు.

ఆటపాటలతో బోధన ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పరిసరాలను పరిచయం చేస్తూ ఆటపాటలతో బోధన జరగాలని మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట హరిజనవాడ, మెయిన్, ఉర్దూ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు ఆటపాటలతో పరిసరాలను పరిచయం చేస్తూ బోధన చేయాలని బోధన విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికితీసే విధంగా బోధన ఉండాలని తెలిపారు. ఫిక్టోరియల్ డిక్షనరీలు, లైబ్రరీ పుస్తకాలు ప్రతి రోజూ విద్యార్థులు ఉపయోగించే విధంగా చూడాలన్నారు. పాఠశాల అన్ని రికార్డులను పరిశీలిస్తూ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలని సూచించారు. అరగంట పాటు రీడింగ్ అవర్స్ నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ అర్షియా బేగం పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోగోలు మండలం జువ్వలదిన్నె హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు నోట్స్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం సనాతన ఫౌండేషన్ అధ్యక్షుడు బోద్దుకూరి. నారాయణరావ ుగురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా విద్యా దానం ఎంతో విశిష్టమైన దన్నారు.కార్యక్రమంలో కన్నా పవన్ కుమార్, ఉపాధ్యాయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు 'అయ్యంకి'

ప్రజాశక్తి-మర్రిపాడు: గ్రంథాలయ పితామహునిగా పేరుగాంచిన అయ్యంకి వెంకటరమణయ్య అందరికీ ఆదర్శప్రాయుడని గ్రంథాలయాధికారి దివానపు నారాయణరావు పేర్కొన్నారు. గురు వారం శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకటర మణయ్య 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. గ్రంథాలయ స్థాపనలో ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు.

దేవాలయంలో అన్నదానం

ప్రజాశక్తి-సంగం

మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఆలయాల్లో చౌడమ్మ తల్లి జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి.రాళ్లచెలిక ప్రాంతం లో వెలిసియున్న బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి చందన అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం.963/2022

బిట్వీన్:
గంగవరపు కిరణ్ కుమార్. ...పిటీషనరు
మరియు
కోరా కిషోర్ నాయుడు వగైరాలు ....రెస్పాండెంట్లు

టు,
1వ రెస్పాండెంటు:
కోరా కిషోర్ నాయుడు, తండ్రి.కృష్ణయ్య,
నివాసం.ఫ్లాటు నెం.301, రిత్విక్ ఎన్ క్లేవ్,
శ్రీ వెంకటేశ్వర అపార్ట్ మెంటు, దర్గామిట్ట,
నెల్లూరు (టౌన్ & జిల్లా)
(బొలెరో కారు ఓనరు ,నెం. AP 39 Q 0234)

పై నెంబరు ఓ.పి.లో పిటీషనరు, తనకు యాక్సిడెంటులో తగిలిన దెబ్బలుకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేయగా సదరు పిటీషనులో 1 వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.31- 07-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.31-07-2025

చంద్రగిరి బాబు రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.
సెల్:94417 53067

Before The IV Addl. Motor Accident Claims District Judge : Nellore
M.V.O.P.No. 258 / 2025

1. Dublsetty Divyesh Raj - Claimant
Versus
1. **M/s. BMH Transport Services,**
Rep.by **Voosa Venkatesh**
(Owner of the BUS), Nellore.
and 2 others - Respondents

Notice to 1st Respondent
M/s. BMH Transport Services,
Rep.by **Voosa Venkatesh,**
(Owner of the BUS), Residing at Ground Floor, 2-5-114, Opp. Prathivari School, Narukuru Road, Nawabpet, Nellore Urban, SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే14-8-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తాటి వెంకట కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 368 / 2022

M/s. Canara Bank, Trunk Road, Branch, Nellore, Rep.by its **Chief Manager.** - Plaintiff
Vs
M/s. Bigman Dress,
Rep by its Proprietor, **Sk.Muntaz,**
PNM School Street, Pedda Bazar, Nellore. - Defendant

Notice to Defendant
M/s. Bigman Dress, Rep.by its Proprietor, **SK.Muntaz,** W/o **Zaweed,** Shop No.1, Near Abbas Ali Khan Mosque, PNM School Street, Pedda Bazar, R/o 18139, Kacheri Street Barracks, Nellore-524001.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే.5-8-2025.ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore.
A.S.No. 7 / 2025

Rapuru Kondaiah - Appellant / Plaintiff
Vs
1. Rapuru Malakonda Reddy,
2. Badi Prameelamma
- Respondents / Defendants 1 and 2

Notice to 1st Respondent
Rapuru Malakonda Reddy,
S/o **Chinna Konda Reddy,**
at ward No.26-1, Door No.13-469,
Bhaktavatsala Nagar, Nellore City.

పై నెంబరున అప్పిలెంట్ నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఒ.ఎస్.నెం. 62/2016 అను దావాలో తే30-01-2023దిన ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే30-07-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.శ్రీనివాసన్, B.Sc., B.L.,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఇండియన్ బ్యాంక్ — इलाहाबाद ALLAHABAD
శాఖవరం బ్రాంచి
వయా పోకూరు-కందుకూరు, శాఖవరం గ్రామం, వాలేటివారిపాలెం (మండలం), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఏపి-523113.

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

మా బ్యాంక్ వద్ద తాకట్టు పెట్టిన ఆభరణాలను విడిపించుకొనలేదు / ఋణగ్రహీతకు ముందస్తు సమాచారం పంపినప్పటికీ చెల్లించలేదు. అందువలన, ఇండియన్ బ్యాంక్, **శాఖవరం బ్రాంచి** వద్ద **ది. 12-08-2025న సా. 4.00 గం.లకు** తాకట్టు పెట్టిన ఆభరణాలు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా ప్రాతిపదికన వేలం వేయబడును.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: కామినేని విజయ్ కుమార్, 6-9, వి.ఆర్.కోట, లింగసముద్రం, నెల్లూరు-523113.

క్ర. సం.	ఋణ ఖాతా నెం.	ఆభరణము	మంజూరు తేది	బకాయి మొత్తం	స్థూల బరువు (గ్రాములలో)
1	7880791281	2పి - సరుడు - 1	03-10-2024	రూ.1,01,885/-	21.00

పైన తెలిపిన వ్యక్తి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. లేనిచో బ్యాంక్ ఆభరణాలను వేలం వేస్తుంది మరియు రుణం, దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చుల కొరకు మొత్తాన్ని వినియోగిస్తుంది.

వేలం నిబంధనలు: 1) ఆభరణాల నాణ్యత కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఆభరణాలు ఉన్నవి ఉన్నట్లుగా వేలం వేయబడతాయి. ఆభరణాలను తాకట్టు పెట్టినవారు మరియు గెలిచినవారు పై దానికి బాధ్యులవుతారు. **2)** ఏ కారణాలు తెలుపకుండా వేలం దరఖాస్తును తిరస్కరించుటకు హక్కు బ్యాంక్‌కు కలదు. **3)** వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వ్యక్తులు తెలిపిన టైమ్ షెడ్యూల్ ప్రకారం వేలం తేదీన ఒక ఫోటోగ్రాఫ్ మరియు చెల్లుబాటగు ఫోటో గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువుతో పాటు చెల్లుబాటగు పాన్‌కార్డు తీసుకురావాలి. **4)** వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు **ది.12-08-2025న మ. 2.00 గం.**లోగా వాపసు చేయబడే డిపాజిట్ **రూ. 5000/-** చెల్లించి రశీదు పొందాలి. వేలం అదే రోజున సా.4.00 గం.కు ఇండియన్ బ్యాంక్, శాఖవరం బ్రాంచి వద్ద జరుగుతుంది.

తేది: 24-07-2025 — బ్రాంచి మేనేజర్
ప్రదేశము: శాఖవరం — ఇండియన్ బ్యాంక్

నోటీసు
మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,అద్దంకి
E.A.No: 116/2024
IN
E.A. No: 602/2019
IN
E.P.No: 64/2010
IN
O.S.No: 199/1984

Between :
రావిపాటి సుబ్బారావు(డైడ్) మరియు 4గురు ...డిగ్రీ హోల్డర్స్ /పిటిషనర్స్
మరియు
పోతేపల్లి నాగభూషణం (డైడ్) మరియు మరి కొందరు.... రెస్పాండెంట్స్ / జెడిఆర్స్ ప్రతివాదులు/ జెడిఆర్స్

6వ రెస్పాండెంట్ / జె.డి.ఆర్
చంద్రపాటి నాగేశ్వరమ్మ భర్త సూర్యనారాయణచారి, మూలపేట కోనేటిమెట్ట నెల్లూరు టౌన్, నెల్లూరు మండలం, మరియు జిల్లా.

పైనంబరులో డిక్రీ హోల్డర్ మీవగైరాలపై పొందబడిన డిక్రీ అమలు నిమిత్తం E.Pవేసి యుడగా. డిక్రీ హోల్డర్ రావిపాటి సుబ్బారావు చనిపోయి నందున పైE.Pలో వారి వారసులుగా చేర్చుటకు గాను L.Rపిటిషన్ దాఖలు చేసియున్నాము. పిటిషను నోటీసులు ఎన్ని సార్లు పంపిన అందనందున 31-07-2025 తేదీన నోటీసులు నిమిత్తం కోర్టు వారు వాయిదా వేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో కోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమషములకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ వలసినది. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
అద్దంకి — **కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ**
తేది : 24-07-2025 — ఎం.ఏ,ఎల్.ఎల్.బి
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్,
అద్దంకి

IN THE COURT OF THE FAMILY JUDGE, NELLORE.
F.C.O.P.No. 116 / 2025
(In the matter of the minor's sons by name **1. Cheabolu Sudharsan, 2. Cheabolu Vishnu Sai,** now ages, 14 and 9 years respectively, being minors, to sale the Schedule mentioned properties by hteir mother and natural guardian **Cheabolu Chandrika @ Vangara Chandrika,** W/o Late **Nageswara Rao)**

1. Cheabolu Sudharsan
2. Cheabolu Vishnu Sai
1 & 2 are being minors rep by their Mother and Natural guardian Cheabolu Chandrika @ Vangara Chandraka) ... Petitioners
Vs
Nil ... Respondents

జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా పై నెంబరు కేసులో 1వ పిటిషనరుకు తండ్రి గారైన **Nageswara Rao** మరియు 2వ, పిటిషనరుకు తండ్రి లేట్ **Nageswara Rao** మరణించినందున ఆయన పేరుతో ఉన్న ఈ క్రింది షెడ్యూలు ఆస్తులలో ఐటం నెం.1 మరియు ఐటం నెం.2 ఆస్తులను మైనర్ కుమారులు అయిన 1వ పిటిషనర్‌కు, 2వ పిటిషనర్‌కు ఆస్తులలో హక్కుదారులై ఉన్నందున వారి తల్లిగారు అయిన **Cheabolu Chandrika @ Vangara Chandrika** ని గార్డియన్‌గా నియమించి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను అమ్మటకు పర్మిషన్ ఇవ్వమని కోరుచూ పై కోర్టులో F.C.O.P.No. 116 / 2025 పిటిషను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే28-8-2025 దిన** పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున ఎవ్వరికైనా ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

Petition Schedule Property

Item No.1 : SPSR Nellore District, Nellore Sub Registration District, Nellore Rural, Ambapuram Village Panchayat, Nellore Municipal Corporation Limits Sy. No.108/2P an extent of Ac. 1-50 Cents land out of it an extent of 27 Ankanams and 56 Sq. yds of Vacant site. P R No. 12/2004 Plot No.122 within the following boundaries: East : 30 feet layout road, South: Plot No.121, West: 30 feet layout Road, North: Plot No.123.

Item No.2 : SPSR Nellore Registration District, Podalakuru Sub Registration, Podalakuru Mandal, Podalakuru Village Korumetta Sy No. 198/2 total extent Ac.0-91 Cents Ac.0-41 Cents Sy.No. 200/1c Total extent Ac.2-10 cents Sy No.00/2 total Extent 7-31 cents Ac.3-52 Cents and Ac.6-03 cents, equal lay out plots Block No.II Srinivasapuram limits Ravula Nagar D.No.2/43 eastern side lay out plan Plot No.194 an extent of 62 Ankanams site within the following boundaries : East : Site belongs to others, South: Plot No.195, West: Plot No.192 and 193, North: Lay out Road, With all easementary rights.

పువ్వాడి శంకరయ్య, B.A.L., B.L.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్: **98495 04485**